పార్ట్‌టైం ఉద్యోగులను తొలగించడం అన్యాయం

నస్పూర్, సెప్టెంబరు 4 : రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,500లకు పైగా సాంఘీక సంక్షేమగురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం, గెస్ట్‌ఫ్యాకల్టీ, స్పెషల్ టీచర్లను తొలగించడం అన్యాయమని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరి తొలగింపు ద్వారా విద్యార్థుల విద్యపై ప్రభావం పడుతుందన్నారు. ఈ ఉద్యోగాలపై ఆధారపడి చాలా కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచించి తొలగింపు విధానాన్ని రద్దు చేసి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు.

మూడు పశువులు మృతి

కోటపల్లి, సెప్టెంబర్ 4 : మండలంలోని వేర్వేరు చోట్ల మూడు పశువులు మృతి చెందాయి. మండలంలోని పుల్లగామ గ్రామానికి చెందిన నర్సింహుల రమేశ్‌కు చెందిన ఎద్దు వరద నీటిలో కొట్టుకుపోయి మరణించింది. సిర్సా గ్రామానికి చెందిన పెద్దింటి పున్నంచంద్‌కు చెందిన ఎద్దు రొయ్యలపల్లి గ్రామం సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు, సర్వాయిపేట గ్రామానికి చెందిన ఈర్ల కుమార్‌కు చెందిన గేదె గ్రామంలో మిని ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు తగిలి మరణించాయి. మరణించిన పశువులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని పశువుల యజమానులు కోరుతున్నారు.

ముందస్తు జాగ్రత్తతోనే వ్యాధుల నివారణ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 4 : ముందస్తు జాగ్రత్తతోనే వ్యాధులను నివారించవచ్చని కౌన్సిలర్ సూరం సంగీత తెలిపారు. పట్టణంలోని ఒకటవ వార్డు కన్నాల బస్తీలో బుధవారం మెడికల్ అధికారి సుచరిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు సౌజన్య, అలేఖ్య, జుబేర్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, మెడికల్ సిబ్బంది, టీఎంసీ దుర్గయ్య, అంగన్‌వాడీ టీచర్లు రాధా భాయి, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలి

గోలేటి జీఎం కార్యాలయంలో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, సెప్టెంబర్ 4: బెల్లంపల్లి ఏరియాలో వర్షభావ కారణాల వలన తగ్గిన బొగ్గు ఉత్పత్తిని పూర్తి స్థాయిలో భర్తీ చేయటం కోసం చర్యలు ముమ్మురం చేయాలని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ ఏరియా అధికారులకు సూచించారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏరియాలోని ఉన్నత అధికారులతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రారంభం కానున్న గోలేటి ఓసీపీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, పీవోలు నరేందర్, ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా లతో పాటు పలువురు ఉన్నారు.

రూ.20వేలు నష్ట పరిహారం చెల్లించాలి

పత్తి పంట పరిశీలిస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవినాయక్

రెబ్బెన, సెప్టెంబర్ 4: ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రైతుల పత్తి ,వరి పంటలకు నష్టం జరిగిందని సర్కారు స్పందించి ఎకరానికి రూ.20వేలు నష్ట పరిహారం చెల్లించాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రవినాయక్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి పత్తి పంట పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు మోహన్, తిరుపతి, సంజు, గణేశ్‌లాల్, సురేశ్, ఉమేశ్, సుభాశ్, బాలియా, రాజేశ్వర్, రాజేందర్ లతో పాటు పలువురు ఉన్నారు.

జలమయం

- తగ్గని వాన, వరద
- రాకపోకలకు అంతరాయం
- లోతట్టు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

గుడిపేటలో నీట మునిగిన వెంచర్

మంచిర్యాల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 4: గోదావరి, రాళ్లవాగులలో బుధవారం ఉదయం నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టునుంచి నాలుగు లక్షలకు పైబడి క్యూసెక్కుల నీటిని వదలడంతో గోదావరి పరవళ్లుతొక్కింది. మంచిర్యాలలోని పుష్కరఘాట్ గద్దెలు పైవరకు నీటమునిగాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ కిందపడి పోయింది. సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా గోదావరి నదిలో వేసిన కరెంటు స్థంభాలు పడిపోయాయి. దీంతో వాటికి ఉన్న కరెంటు తీగలు బలంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను లాగడంతో అది కిందపడిపోయింది. గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. మరోపక్క రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించింది. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం మంచిర్యాలకు ఎగువన ఉన్న మండలాల్లో కురిసిన వర్షంతో ఈ వాగులో వరద ప్రవాహం పెరిగింది. మంచిర్యాలలో వర్షంతో బృందావన్ కాలనీలో రోడ్లపైకి భారీగా వరదనీరు చేరడంతో అక్కడ నివసించే ప్రజలు ఇండ్లకే పరిమితం కావాల్సి వచ్చింది.

హాజీపూర్, సెప్టెంబర్ 4 : రాత్రి నుంచి భారీ వర్షం పడటంతో మండలంలోని పలు గ్రామాల్లోని రోడ్ల పైనుంచి నీటి ప్రవాహం కొనసాగింది. మండలంలోని పలు చెరువులకు జలకళ ఉట్టి పడింది. దొనబండ ఊర చెరువు మత్తడి దూకింది. గుడిపేటలోని చెరువు నీటితో నిండుకుండను తలపిస్తుంది. మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను హాజీపూర్ ఎస్ఐ, మండల తహసీల్దార్‌లు పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. వేంపల్లిలోని మేకల మంద లోనికి నీరు చేరగా హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావ్ దేశ్ పాండే నీటి ప్రవాహ ఉధృతిని పరిశీలించి మేకల మందను సురక్షిత ప్రాంతానికి తరలించారు. వీరి వెంట ఆయా గ్రామాల ప్రత్యేక అధి కారులు డిప్యూటీ తహసీల్దార్ హరిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభు, పంచాయతీ కార్యదర్శి ప్రతిభ, ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు. మండలంలోని పడ్తన్‌పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ జలమయం అయింది. ఇండ్లలోనికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో కాలనీ వాసులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలిం చారు. ఎమ్మెల్యే చొరవ చూపి పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేదిశగా కృషి చేయాలని కాలనీ వాసులు కోరారు. సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 4: వినూత్న కాలనీకి వెళ్లే దారిలో ఉ న్న తాత్కాలిక వంతెన వరదలకు మునిగిపోయింది. వరద ప్రవాహం తగ్గిన తర్వాత వంతెన మొత్తం ధ్వంసమై రాక పోకలకు ఇబ్బందిగా మారింది. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినూత్న కాలనీ ప్రజలు అధికారులను కోరారు. వినూ త్న కాలనీలోని బ్రిడ్జి చాలా వరకు డ్యామేజ్ కావడంతో ప్రమా దాలు చోటు చేసుకోకుండా బారికేడ్‌లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ చిట్యాలసతీష్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

గాజుల వాడకు వెళ్లే దారి జలమయం..

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 4 : మండలంలోని బురుగుడ గ్రామంలోని బీసీ కాలనీలో బుధవారం డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలో చెత్త పేరుకపోవడంతో వర్షపునీరు ఇడ్లలోకి చేరడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమ పంచాయితీ కార్యదర్శికి సమాచారం ఇచ్చిన స్పందించక పోవడంతో కాలనీ వాసులు నేరుగా కలెక్టరేట్ కంట్రోల్ నెంబరకి కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వెంటనే పంచాయితీ కార్మికులు వచ్చి డ్రైనేజీలో ఉన్న చెత్తను తొలగించడంతో నీరు కొంతమేరకు వెళ్లిపోయాయి. అధికారులు సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

మందమర్రి, సెప్టెంబర్ 4 : మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో బుధవారం ఉదయం భారీ వర్షం కురవ డంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి కార్మిక కాలనీలతో పాటు శ్రీపతినగర్, విద్యానగర్, శాంతినగర్, పాతబస్టాండ్, అంగడిబజార్, యాపల్ ఏరియాలతో పాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో రోడ్లపై భారీ ఎత్తున వర్షపు నీరు నిలువడంతో ప్రజలు, వాహనాల చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలోకి భారీ ఎత్తున వర్షపు నీరు చేరడంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల కమీషనర్‌లు నిలిగొండ వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, ఏఈ అచ్యుత్‌లు స్పందించి నీరు నిలిచిన ప్రాంతాలను, కాలనీలను సందర్శించి సహాయక చర్యలు చేపట్టారు.

కొండాపూర్, కోనూర్ గ్రామాల రాకపోకలు నిలిపివేత

కాసిపేట, సెప్టెంబర్ 4 : కాసిపేట మండలంలోని కొండాపూర్ నుంచి కోనూర్ గ్రామానికి రాకపోకలకు అధికారులు నిలిపివేశారు. కొండాపూర్, కోనూర్ మధ్య వాగు ఉండడంతో వర్షాల కారణంగా వాగు బ్రిడ్జిపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిశీలించిన అధికారులు దాన్ని మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంపీవో షేక్ సప్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు దీప్తి, రజిత పాల్గొన్నారు.

పొంగుతున్న వాగు కరంజీవాడ ప్రజల పాట్లు

కెరమెరి, సెప్టెంబర్ 4 : రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు పెద్దవాగు పొంగి ప్రవహిస్తోంది. బుధవారం కరంజీవాడ గ్రామానికి చెందిన కొంతమంది అత్యవసర పనుల కోసం కెరమెరికి రావాల్సి ఉండగా పెద్దవాగు అడ్డంకిగా మారింది. దీంతో వారు తాము వేసుకున్న బట్టలు మూటకట్టి నీటిలో ప్రమాదకరంగా దాటి వచ్చారు. వాగు దాటిన అనంతరం అవే దుస్తులు వేసుకొని కెరమెరికి చేరుకున్నారు.

ఆసిఫాబాద్ టౌన్:గాజుల వాడ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కెరమెరి : అనార్‌పల్లి వాగు దాటుతున్న కరంజీవాడ ప్రజలు

జలమయంగా అంగన్‌వాడీ కేంద్రం

పెంచికల్‌పేట్, సెప్టెంబర్ 4 : మండలంలోని ఎల్లూరు(కొమ్ముగూడ) ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి జలమయంగా మారింది. పక్కన నూతనంగా మంజూరైన పెంచికల్ పేట్ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. అందులో భాగంగా స్కూల్ పక్కన కల్వర్టు నిర్మాణం కోసం జేసీపీ ద్వారా తవ్వగా అందులో నీరు బయటకు పోకపోవడంతో ఆ నీరు అంగన్‌వాడీ కేంద్రంలోకి వచ్చింది. దీంతో కోడిగుడ్లు, బాలామృతం, బియ్యం నిత్యవసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

జలమయంగా మారిన కొమ్ముగూడ అంగన్‌వాడీ కేంద్రం

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

నస్పూర్, సెప్టెంబరు 4 : జిల్లాలో పండగలను మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీసీపీ భాస్కర్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగలను మత సామరస్యంతో శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. డీసీపీ మాట్లాడుతూ నిమజ్జనం రోజు లక్సెట్టిపేట మండలంలోని రాయపట్నం, మంచిర్యాల పట్టణంలోని గౌతమేశ్వర ఆలయం, సీతారాంపల్లి, ఇందారం, చెన్నూరులోని పెద్ద చెరువు, బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మగుడి ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

ఎండీఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్నిక

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 4: రాష్ట్ర మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన జక్కుల సాగర్ నియమిస్తున్నట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతు తనపై విశ్వాసంతో రాష్ట్ర కమిటీలో స్థానం కల్పిస్తు సంయుక్త కార్యదర్శిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ

కౌటాల, సెప్టెంబర్ 4 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలోని ఫార్మసి, ప్రసవాల గది, తదితరగదులను ఆయన పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. వివిధ రోగాలపై ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైనా వైద్య సేవలం అందించాలని, జ్వరాల బారిన పడిన వారి రక్త నమూనాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆసిఫాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధార్థ, ఆయూష్ వైద్యాధికారిని తస్మీయ, హెఇవో కెటేష్, స్టాఫ్ నర్సు వర్ష, సిబ్బంది ఉన్నారు.

వాలీబాల్ పోటీలు వాయిదా

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 4 : పాఠశాల క్రీడా సమాఖ్య చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 4న నిర్వహించనున్న అండర్ 17 బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు వాయిదా వేసినట్లు కార్యదర్శి సీహెచ్ ఫణిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని, త్వరలో నిర్వహణ తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

రూ.938కే విద్యుత్ మీటర్

దహెగాం, సెప్టెంబర్ 4 : గృహజ్యోతి పథకంలో భాగంగా రూ.938 చెల్లించి విద్యుత్ మీటరను పొందవచ్చునని విద్యుత్ ఏఈ రవిందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు అమలు చేస్తున్నదున మీటర్ లేనివారు ఆధార్‌కార్డుతో తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

లక్సెట్టిపేట, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని లక్సెట్టిపేట జూనియర్ కళాశాల డీఐవో అంజయ్య అన్నారు. పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాల సెమినరీ హాలులో బుధవారం బదిలీపై వెల్లిన కళాశాల ప్రిన్సిపల్ శైలజతో పాటు లెక్చరర్లు విజిత్ కుమార్, పద్మ, జూనియర్ అసిస్టెంట్ శారధలను సన్మానించారు. కార్య క్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సంతోష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మన్ రావు, అధ్యాపకులు బుర్ర అశోక్‌గౌడ్, అరవింద్, శ్రీనివాస్‌రావు, చిన్నయ్య, బాలాజీ, హేమచందర్, లక్ష్మిసరస్వతి, మహేందర్, రాంప్రసాద్, క్రాంతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

బెజ్జూర్, సెప్టెంబర్ 4 : కొమురంభీం జిల్లా, జైనూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళను మాయమాటలు చెప్పి అదే గ్రామినికి చెందిన మగ్దూం అనే వ్యక్తి మహిళపై అత్యాచారయత్నం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని మండల ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆదివాసి భవనంలో ఆదివాసి నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోడ్ప విశ్వేశ్వర్, కొడ్ప శంకర్, కొరెత తిరుపతి, సిడం సకారాం, పెద్దం శంకర్, ఆత్రం బక్కయ్య, తొర్రెం ప్రశాంత్, మేడి సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

దహెగాం, సెప్టెంబర్ 4 : మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన లాట్కరి పెంటయ్య, అల్లూరి శంకర్‌లతో పాటు ఖర్జీ గ్రామానికి చెందిన రౌతు శంకర్‌లు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ్, నాయకులు తుమ్మిడ బక్కయ్య, ఎల్కరి సంజీవ్, మల్లగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చప్పిడ సంజీవ్, దబ్బిట సత్యానా రాయణ, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 4: సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన చింతల మోసెస్ నస్పూర్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా 45 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్నారు. నస్పూర్‌లో అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కు మార్, ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. వాహనంలో పీడీఎస్ బియ్యం ఉండడంతో చింతల మోసెస్‌ను అదుపులోకి తీసుకుని, బొలెరో ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.88వేలు ఉంటుందని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పట్టుకున్న వాహనం, నిందితున్ని తదుపరి విచారణ కోసం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు.

ఎస్ఐ పై ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

నెన్నెల, సెప్టెంబర్ 4 : మండలంలోని దమ్మిరెడ్డి పేటకు చెందిన అస్టి చందు అనే గిరిజన రైతు కన్నెపల్లి ఎస్ఐ గంగారం పై ఎస్సీఎస్టీ కమీషన్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. చందుకు కన్నెపల్లి మండలం సాలిగాం శివారులో సర్వేనంబర్ 10లో 14 ఎకరాల భూమి తాతల నుంచి వచ్చిన పట్టా భూమి ఉంది. ఐదు సంవత్సరాల నుంచి నల్గొండ వెంకటి అనే వ్యక్తి కబ్జా చేస్తు వేసినపంటను ట్రాక్టర్‌లతో దున్నించడం చేస్తున్నాడు. దీనిపై పలుసార్లు కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. ఎస్ఐ గంగారం అట్టి భూమిలోకి వెల్లకుండా బెదిరిస్తున్నాడని చందు పిర్యాదులో పేర్కొన్నాడు. న్యాయం కోసం కలెక్టర్‌కు, పోలీస్ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పాడు. తగిన న్యాయం కోసం ఎస్సీఎస్టీ కమీషన్‌కు పిర్యాదు చేశానని చెప్పారు.

ప్రారంభమైన విద్యుత్ ఉత్పత్తి

జైపూర్, సెప్టెంబర్ 4: మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోగల సింగరేణి విద్యుత్‌కేంద్రంలోని రెండవ యూనిట్‌లో బుధవారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. 600 మెగావాట్ల సామర్థ్యం గల రెండవ యూనిట్‌ను రెండు మూడు నెలలుగా ఉత్పత్తి నిలిపివేసి ఓవరాలింగ్ పనులు చేస్తున్నారు. జూన్ 15 నుంచి సెప్టెంబర్ 3 వరకు పనులు నిర్వహించగా బుధవారం ఉత్పత్తి ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

దాబా వంతెనను పరిశీలించిన అధికారులు

వాంకిడి, సెప్టెంబరు 4 : మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని దాబా గ్రామ సమీపంలోని వంతెన వరద నీటి ప్రవాహానికి తెగి పోయింది. దీంతో వర్షానికి దెబ్బతిన్న దాబా వంతెనను బుధవారం ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, తహసీల్దార్ రియాజ్ అలీ పరిశీలించారు. ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

కన్వేయన్స్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 4 : శ్రీరాంపూర్ ఏరియా కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు బుధవారం శ్రీరాంపూర్ ఓసీపీ పీవో ఆఫీస్ ఎదుట సింగరేణి కాంట్రాక్టు కన్వేయన్స్ సంఘం(సీఐటీయూ) అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ నిరసన ఆందోళన చేపట్టారు. డ్రైవర్లు ప్లకార్డులు పట్టుకొని, నల్ల బ్యాడ్జీలు ధరించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. 12 గంటల పాటు వాహణాలు నడిపతే కేవలం 13,000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం కాంట్రాక్టర్లకు 33,000 రూపాయలు చెల్లిస్తుందన్నారు. వెంటనే కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే సమ్మె పోరాటానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేష్, మహేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నస్పూర్, సెప్టెంబరు 4 : నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించడం జరుగుతుందని డీఈవో యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పశువుల కొట్టం దగ్ధం

తాండూర్, సెప్టెంబర్ 4 : మండల పరిధిలోని అచ్చలాపూర్ గ్రామ బ్రాహ్మణవాడలో మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో వల్లూరి రాజేశ్వరశర్మకు చెందిన పశువుల కొట్టంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కాగా మొత్తం పశువుల కొట్టం కాలిపోయింది. అందులో గల ఒక ఆవు మృతి చెందగా మరో లేగదూడకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తాండూర్ రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి కాలిపోయిన పశువుల కొట్టంని పరిశీలించి పంచనామా నిర్వహించి నివేదికను పై అధికారులకు పంపినట్లు తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తాండూర్, సెప్టెంబర్ 4 : మండలంలోని రైతులు రైతు వేదికను సద్విని యోగం చేసుకోవాలని తాండూర్ ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి ప్రేమ్‌కు మార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేనందువల్ల పంట రుణం మాఫీ అవ్వని రైతులు వారి పట్టా పాస్‌బుక్, క్రాప్ లోన్ పుస్తకం, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్‌లు, డిక్లరేషన్ ఫారంలో వివరాలు నింపి గురువారం కొత్తపల్లి రైతువేదిక వద్దకు రావాలన్నారు.

నిందితులకు శిక్ష పడేందుకు కోర్టు కానిస్టేబుల్ బాధ్యత కీలకం

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 4: కోర్టు డ్యూటీ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్ట్‌లలో అండర్ ట్రయల్ ఖైదీలని నేరుగా జైలు నుంచి పోలీసు ఎస్కార్ట్ ద్వారా కాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టాలని కోర్ట్ కానిస్టేబుల్ లకు సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, మంచిర్యాల జోన్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

చెన్నూర్, సెప్టెంబర్ 4: ట్రస్మా ఆధ్వర్యంలో చెన్నూర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, వేమనపల్లి మండలాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రఫణి, చెన్నూర్ మండల అధ్యక్షుడు కొరళ్ళ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాజాఖంరోద్దీన్, మాజీ జడ్‌పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, ఎంఈవో రాధకృష్ణమూర్తి, ట్రస్మా నాయకులు నరేందర్‌రెడ్డి, ఫయాజ్, జుల్ఫీఖర్, పుప్పాల ప్రవీణ్, జగన్మోహన్‌రెడ్డి, ఇష్తేఖర్ అలీ, జలాల్, శ్రావణ్, మణికందన్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 4 : కార్మికుల సమస్యల పరిష్కారానికి టీబీజీకేఎస్ పోరాడుతుందని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం శ్రీరాంపూర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం రాజకీయ ఒత్తిల్లతో ఉద్యోగుల పదోన్నతుల నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో అంతర్గత ఖాళీలు భర్తీ చెయడానికి పరీక్షలు నిర్వహించి, దరఖాస్తులు తీసుకొని అర్హులకు పదోన్నతులు కల్పించకుండా రాజకీయ ఒత్తిల్లతో జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఎలక్ట్రికల్ చార్జ్‌హ్యాండ్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహించి 35 మందిని ఎంపిక చేసి వారికి యాజమాన్యం కౌన్సిలింగ్ పేరిట పదోన్నతులు కల్పించడం లేదని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే సింగరేణి పాలసీ ప్రకారం పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌సీవో కార్యాలయం ఎదుట ధర్నా

నస్పూర్, సెప్టెంబరు 4 : సాంఘీక సంక్షేమగురుకుల పాఠ శాలల్లో పార్ట్‌టైం ఉద్యోగులను తొలగించడాన్ని నిరసిస్తూ బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్‌సీవో కార్యాలయం ఎదుట పార్ట్‌టైం ఉద్యోగాలు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను అకా రణంగా తొలగించారని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రభుత్వం వెంటనే తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలన్నారు.

సీజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 4 : మారుమూల గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో తుకా రం భట్ వైద్యాధికారులను అదేశించారు. బుధవారం మండలంలోని వెంకట్రావ్‌పేట్‌లో నిర్వహించిన వైద్య శిబిరంను జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతితో కలసి సందర్శించారు. సీజినల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న జ్వరం వచ్చిన దగ్గరలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలనీ, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఆనంతరం నిన్న అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థి దంద్రె గం గోత్రి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నవత, ఏపిడామాలడిస్ట్ ప్రశాంత్, జిల్లా మలేరియా సుపరివైజర్ అశోక్, ఎంపీడీవో సత్యనారాయణ ఉన్నారు.

గురుభ్యోనమః

- నేడు గురుపూజోత్సవం.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
- ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 4 : మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రేమగా పూజించేందుకు, స్మరించుకునేందుకు గాను, సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా, గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధిస్తారు. ఇందుకోసం 4వ తేదీనే ఏర్పాట్లు చేసుకున్నారు. తనలోని జ్ఞాన సంపదను విద్యార్థులకు పంచడం ద్వారా వారి భావి జీవితానికి బంగారు బాటలు వేసిన గురుదేవుడిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరి మనసుల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారు. ఉపాధ్యాయ వృత్తికి అపారమైన గౌరవాన్ని తెచ్చిపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుత్తణిలో 1888వ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన జన్మించారు. ఉపాధ్యాయ వృత్తిపై తన ప్రేమను చాటుకున్న రాధాకృష్ణన్ కోరిక మేరకు సెప్టెంబర్ 5న భారత దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తుండడం గమనార్హం. ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఏటా సెప్టెంబర్ 5న వారిని సత్కరిస్తున్నారు. ఈ యేడు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు, నీళ్ల బాటిళ్ల పంపిణీ

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 4 : చెన్నూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ నల్లగొండ పోచమ్మవాడ పాఠశాలలో బుధవారం కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, నీళ్ల బాటిళ్లు పంపిణీ చేశారు. కొల్లి భారతి, డాక్టర్ విష్ణువర్ధన్ రావులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్కూల్ విద్యార్థులకు 116 భోజన ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయుడు ఎం.వేణుగోపాల్ రావు, డాక్టర్ ఉదయ్‌కుమార్, సేవా సమితి అధ్యక్షుడు వడ్డే వినయ్ కుమార్, కోశాధికారి వెనిగళ్ల శ్రీనివాసరావు, ప్రధాన సమ న్వయకర్త బోతనపల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గంగవరపు శ్రీహరి, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్ రావు, ఆర్కే ప్రసాద్, బీ.లక్ష్మీ నారాయణ, త్రివేణి, బి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన జీపీ కార్మికులు

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 4 : సిర్పూర్(టీ) మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు బుధవారం తమ విధులను బహిష్కరించారు. బుధవారం సిర్పూర్(టీ) జీపీ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేసి, అనంతరం విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 7, 8 నెలలుగా తమకు జీతాలు చెల్లించలేదని, జీతాలు చెల్లించేవరకు విధులు నిర్వహించేది లేదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గణేశ్ విగ్రహాల సమాచారం ఇవ్వండి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 4: వినాయక చవితి సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ప్రతిష్టించే గణేశ్‌విగ్రహాల సమాచారం ముందస్తుగా పోలీసులకు ఇవ్వాలని మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం తేదీ, నిమజ్జనం ఏ ప్రదేశంలో చేస్తారో తెలుపవలసిందిగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 4 : చెన్నూర్ పట్ట ణంలో ప్రతిష్టించే వినాయక విగ్రహాల సమాచారం తెలుపాలని గణేశ్ ఉత్స వ కమిటీని చెన్నూర్ పట్టణ ఎస్‌హెచ్‌వో, పోలీసులు కోరారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటలూ ఇద్దరు వ్యక్తులు కచ్చితంగా ఉండేలా చూసు కోవాలని సూచించారు. మండపాల వద్ద మద్యం తాగి ఉండడం, ప్లే కార్డ్స్ ఆడడం, మరే ఇతర గొడవలు జరుగకుండా ఉత్సవ కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.